రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ప్రకాశం



జిల్లా వార్తలు



## ప్రజారోగ్యంపై..
# ఎమ్మెల్యే ఫోకస్

- కందుకూరు ఏరియా వైద్యశాల స్థాయి పెంచండి
- 100 పడకల నుంచి 300కు విస్తరించాలని ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే ఇంటూరి
- వినతిపత్రం ఇచ్చి.. సమస్యలు తెలియజేసిన ఎమ్మెల్యే
- సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు



**కందుకూరు, ఫిబ్రవరి 19 (జాతీయ వార్త):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం అమరావతి సచివాలయంలో కలిశారు. కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల స్థాయిని పెంచేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2003లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో 100 పడకల వైద్యశాలగా మార్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. మూడు నియోజకవర్గాలకు చెందిన రోగులు ఏరియా వైద్యశాలకు వస్తున్నారని, పెరిగిన జనాభా దృష్ట్యా... ఆసుపత్రి స్థాయిని పెంచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. పడకల సంఖ్యను 300కు పెంచాలని కోరారు. అలాగే పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న కందుకూరు ప్రాంతానికి, ప్రస్తుతం వైద్యశాలలో సదుపాయాలు సరిపోవటం లేదని, పడకలతో పాటు ఇతర సౌకర్యాలు కూడా కల్పించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి అందించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, త్వరలోనే ఆసుపత్రి స్థాయిని పెంచేలా సహకారం అందిస్తానని ఎమ్మెల్యేకు తెలిపారు.

## వేడుకలా..
# ఆత్మీయ కలయిక



- మంత్రి లోకేష్ ఆత్మీయ విందులో ఒంగోలు, బాపట్ల పార్లమెంటు సెగ్మెంట్ల ప్రజాప్రతినిధులు
- నో పాలిటిక్స్.. నో అసెంబ్లీ డిస్కషన్స్..
- పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి దంపతులు



**కందుకూరు, ఫిబ్రవరి 19 (జాతీయ వార్త):** నిత్యం రాజకీయాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, నియోజకవర్గ సమస్యలతో క్షణం తీరికలేకుండా గడిపే ప్రజాప్రతినిధులను మంత్రి నారా లోకేష్... ఓ మూడు గంటల పాటు ఇవేమీ సంబంధంలేని సరికొత్త ఆనంద ప్రపంచంలో ఉంచారు. మంత్రి నారా లోకేష్ గురువారం రాత్రి ఉండవల్లి నివాసంలో ఇచ్చిన విందుకు ఒంగోలు, బాపట్ల కూటమి ప్రజాప్రతినిధులు కుటుంబసభ్యులతో హాజరయ్యారు. వీరిని లోకేష్ ఆత్మీయంగా ఆహ్వానించారు. నో పాలిటిక్స్.. నో అసెంబ్లీ డిస్కషన్స్.. సరదా సంభాషణలు.. ఆట పట్టించుకోవడం.. ఫుల్ జోష్‌తో సాగింది విందు. నేతలు ఒకరికొకరు బాగా పరిచయం ఉన్నా.. కుటుంబసభ్యుల మధ్య అంతగా పరిచయం ఉండదు. ఈ ఆత్మీయ కలయిక నేతల కుటుంబసభ్యులనూ కలిపింది. మహిళలు, పిల్లలు చక్కగా కలిసి మెలిసి మాట్లాడుతూ ఎంజాయ్ చేశారు. వివిధ సమస్యలు, అభివృద్ధి పనుల కోసం ప్రజాప్రతినిధులు ఇచ్చిన గ్రీవెన్స్ స్టేటస్ రిపోర్టును వారికి అందజేశారు. విందు అనంతరం ఆడపడుచులకు మా ఇంటి గౌరవం అంటూ లోకేష్ మహిళలకు మంగళగిరి పట్టుచీరలు అందించారు. ఈ విందు సమావేశానికి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు మంత్రి డీఎస్ బీవీ స్వామి (కొండపి), దామచర్ల జనార్ధన్ (ఒంగోలు), కందుల నారాయణరెడ్డి (మార్కాపురం), ఎం.అశోక్ రెడ్డి (గిద్దలూరు), ముక్కు ఉగ్రనరసింహారెడ్డి (కనిగిరి), ఇంటూరి నాగేశ్వరరావు (కందుకూరు), బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, మంత్రి అనగాని సత్యప్రసాద్ (రేపల్లె), మంత్రి గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి), నక్కా ఆనంద్ బాబు (వేమూరు), ఏలూరి సాంబశివరావు (పర్చూరు), ఎంఎం కొండయ్య యాదవ్ (చీరాల), వేగేశ్న నరేంద్రవర్మరాజు (బాపట్ల), బీఎన్ విజయ్ కుమార్ (సంతనూతలపాడు) హాజరయ్యారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
ప్రకాశం





## వైసిపి గ్రామ కమిటీల నియామకం

**లింగసముద్రం, ఫిబ్రవరి 19 (జాతీయ వార్త):** కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు గురువారం లింగసముద్రం మండలం ఆర్.ఆర్ పాలెం గ్రామంలో వైసిపి మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ, అనుబంధ విభాగాల కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమంలో కిలారి సురేంద్ర, షేక్ నాయబ్ రసూల్, యడవల్లి బాబు, అన్నేబోయినపల్లి మాజీ సర్పంచ్ చీమల శ్రీనివాసులు, పెంట్రాల గ్రామ అధ్యక్షులు కొమ్మి పోతులురయ్య, డబ్బుగొట్టు కాలేష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అవంతికకు ఆర్థిక సహాయం

**గుడ్లూరు, ఫిబ్రవరి 19(జాతీయ వార్త):** గుడ్లూరు మండలం కొత్తపేట రోడ్డులో దురదృష్టవశాత్తు మోటార్ సైకిల్ యాక్సిడెంట్లో గాయపడి అపస్మారక స్థితిలోకి వెల్లి ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్లో స్వర్ణజీపురం గ్రామస్థుడు చిట్టిబాబు కుమార్తె అవంతిక చికిత్స పొందుతోంది. గుడ్లూరు అభ్యుదయ స్కూల్లో ఏడవ తరగతి చదువుతోంది. అవంతికకు వైద్య ఖర్చుల నిమిత్తం తండ్రి చిట్టిబాబు, వారి పెదనాన్న సామ్యేలుని కలిసి, పాప ఆరోగ్యాన్ని గురించి తెలుసుకున్నారు. గుడ్లూరు యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.1,00,000, గుడ్లూరుకు చెందిన నేత్రపురి శ్రీరామసేవక్ సంఘ సభ్యులు రూ.27,400, కందుకూరు శ్రీ రామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ రూ.28,000ను అవంతిక వైద్య ఖర్చుల నిమిత్తం కందుకూరులో వారి కుటుంబీకులకు అందించారు. గతంలో యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ ఈనెల 16వ తేదీన మరొక లక్ష రూపాయలను ఒంగోలు సంఘమిత్ర హాస్పటల్లో వైద్య ఖర్చుల నిమిత్తం అందించారు. అలాగే అవంతిక చదువుతున్నటువంటి అభ్యుదయ స్కూల్, గుడ్లురు యాజమాన్యం కూడా గతంలో రూ.91000 ఆర్థిక సహాయంచేశారు. ఈ సందర్భంగా అద్దంకి అజయ్ బాబు మాట్లాడుతూ పాప వైద్య ఖర్చుల నిమిత్తం దాతల సహకారంతో ఇప్పటివరకు తాను తన మిత్రులు నిర్వహిస్తున్న ట్రస్టుల ద్వారా రూ.346,400 సేకరించి ఇచ్చినట్లు తెలియజేశారు. ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్కు వెళ్లి అవంతిక ఆరోగ్యం గురించి విచారించి వారిని పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పారు. ఆమె ఆరోగ్యం ప్రస్తుతం చాలావరకు బాగున్నదని గతంలో వెంటిలేటర్ మీద శ్వాస తీసుకునేదని, ప్రస్తుతం స్వయంగా శ్వాస తీసుకుంటుందని వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరుకు చెందినటువంటి యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు అద్దంకి అజయ్ బాబు, నేత్రపురి శ్రీరామ సేవక్ కార్యనిర్వాహకులు ఎయిర్టెల్ చిన్న, ఇన్నమూరి సుధాకర్, కందుకూరుకు చెందినటువంటి శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వ శ్రీనివాసులు, చెక్కా వెంకట కేశవరావు, ఇన్నమూరి శ్రీనివాసులు, పబ్బిశెట్టి సురేష్ బాబు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు అవగాహన

**గుడ్లూరు, ఫిబ్రవరి 19(జాతీయ వార్త):** మోచెర్ల గ్రామంలో జరిగిన రైతు శిక్షణ కార్యక్రమం జిల్లా ఉద్యాన అధికారి ఎంపీ సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మామిడిలో పూత, పిందే దశలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు గురించి ప్రధాన శాస్త్రవేత్త డా.రవీంద్ర బాబు వివరించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఫ్రూట్ కవర్స్ రాయితీల గురించి తెలియజేశారు. మామిడిలో పూత దశలో బూడిద తెగులు కనిపిస్తుందని కంపానియన్ మందు 1.5ఎంఎల్ లీటర్ నీటిలో కలిసి పిచికారి చేయాలన్నారు. తేనె మంచు పురుగు నివారణకు బుప్రో ఫెజిన్ 2 ఎంఎల్ పిచికారి చేయమని సూచించారు. మామిడిపిందే (ఫిబ్రవరి 3వ వారం నుండి) కట్టే సమయంలో ఆర్కా మాంగో స్పెషల్ 5ఎంఎల్ నీటికి పిచికారి చేయాలనానరు.. గొంగళి పురుగుల నివారణకు ప్రోక్లైమ్ అనె మందును 0.5ఎంఎల్ నీటికి పిచికారి చేయాలని వివరించారు. రైతులు మామిడి లో నల్ల తామర నివారణకు జిగురు అట్టలు (పసుపు,నీలం,తెలుపు రంగులు) వాడాలని సూచించారు.. మండల ఉద్యాన అధికారి బి.జ్యోతి పండు ఈగ నివారణకు మామిడి తోటలలో బుట్టలు వినియోగించాలనీ సూచించారు. ఫ్రూట్ కవర్సను 50 శాతం రాయితీకి వినియోగించుకోవచ్చని, ఒక రైతు గరిష్టంగా 15000 క్యాబ్/ఒక హెక్టం కు సబ్సిడీ వర్తిస్తుందని, ఈ పథకంని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గుడ్లూరు ఆర్ఎస్కె సిబ్బంది ఝాన్సీ, వెంకట రావు, శ్రీను, సుధ, గుడ్లూరు, ఉలవపాడు మామిడి రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**ఉలవపాడు, ఫిబ్రవరి19 (జాతీయ వార్త):** కరేడు1 సచివాలయం పరిధిలోని ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్కుమార్ గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న దృష్ట్యా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు గాను ఈ వైద్య పరీక్షలు నిర్వహించినట్టు వైద్యులు తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుకోవచ్చని, ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పరీక్షలపై భయం పోవాలన్నారు. అలాగే విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాష్, క్లీన్ ఫుడ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో లక్ష్మీనారాయణ, ఆరోగ్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వేడుకలా.. ఆత్మీయ కలయిక
















Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546